**తరంగాలు**

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

10 సెప్టెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 97

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
10 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 97
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య తీసుకోండి

నాలుగు వారల్లోగా నిర్ణయం తీసుకోకుంటే సుమోటో కేసు
స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్,
తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. అప్పటిలోగా నిర్ణయం తీసుకోకపోతే సుమోటో కేసుగా విచారిస్తామని పేర్కొంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత -మిగతా 2 లో



## తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం

- హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ హర్షం
- పార్టీ మారిన వారు మాజీలు కాక తప్పదు
- ప్రభుత్వానికి చెంపపెట్టు అన్న కేటిఆర్

తరంగాలు-హైదరాబాద్,
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ హై కోర్టులో ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్ వేసింది. తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కీలక తీర్పు వెలువరించింది. అయితే తెలంగాణ హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై భారాస సానుకూలంగా స్పందించింది. ఈ తీర్పుతో ఇక ఉప ఎన్నికలు ఖాయమని పేర్కొంది. ఈ సందర్భంగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్‌కు హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. నాలుగు వారాల తర్వాత దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం -మిగతా 2 లో



## భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు

ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలు
కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటన

న్యూఢిల్లీ,
కొన్నేళ్ల క్రితం కరోనా మహమ్మారితో వణికిన ప్రపంచాన్ని మంకీపాక్స్ అనే వైరస్ చుట్టుముడుతోంది. ఇప్పటికే ఆఫ్రికా, యూరోపియన్ దేశాల్లో వ్యాపించిన ఈ వైరస్‌కు సంబంధించి సోమవారం తొలి కేసు నమోదైనట్లు కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు



## పర్యావరణహితంగా గ్రీన్ ఫార్మాసిటీ

సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలి
కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మాసిటీ
ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుంది
అభివృద్ధికి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి
పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలి
ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,
హైదరాబాద్ శివారులోని గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యావరణహితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని
-మిగతా 2 లో



## చివరి దశకు వరదలపై యుద్ధం

ఇది ముగిస్తే ఇక ఎపి పునర్నిర్మాణంపై దృష్టి
బుడమేరుపై జగన్ ప్రభుత్వం పాపాలు
2.75లక్షల మంది తీవ్ర బాధలు పడ్డారు
బోట్లు ద్వారా ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టించే కుట్ర
జీవితాంతం ప్రజలకోసం పనిచేస్తా: చంద్రబాబు

విజయవాడ,
వరదలపై యుద్ధం చివరి దశకు వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ యుద్ధం రేపటితో ముగిస్తే ఇక ఏపీ పునర్నిర్మాణంపై దృష్టి పెడతామని అన్నారు. సింగ్‌నగర్‌లో వరద వచ్చిన తొలిరోజు తాను పర్యటించినప్పటికీ, ఇప్పటికీ చాలా పురోగతి ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మొదటి రోజు ప్రజలు చాలా బాధగా ఉండటం చూశానని అన్నారు. 9వ రోజు ప్రభుత్వంపై పూర్తి నమ్మకం చూస్తున్నానని తెలిపారు. బుడమేరుపై జగన్ ప్రభుత్వం చేసిన పాపాల వల్ల 2.75లక్షల మంది తీవ్ర బాధలు పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు.
-మిగతా 2 లో



## సికింద్రాబాద్, చర్లపల్లి స్టేషన్ల అభివృద్ధి

రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు సహకరించండి
సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన రెడ్డి లేఖ

హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి.. పదేళ్లుగా ఈ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో రైల్వే రంగం అభివృద్ధి -మిగతా 2 లో

## బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం
కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు
ప్రతి కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం
మృతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు రూ. 5 లక్షలు
వరవకు గురైన ప్రతి ఎకరానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం
తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
యుద్ధప్రతిపాదికన తాత్కాలికంగా రహదారుల మరమత్తులు
డాక్యుమెంట్స్ కొట్టుకుపోయాయని ఆందోళన చెందొద్దు
ప్రతి పోలీసు స్టేషన్లో ఫిర్యాదుల కోసం ప్రత్యేక కౌంటర్
భారీ వర్షాలు, వరదలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం
చివరి బాధితుని వరకు సహాయం అందిస్తాం
రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయం అందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బాధితులకు ఈ -మిగతా 2 లో



## తెలంగాణకు భారీ వర్షసూచన

హెచ్చరించిన వాతావరణ శాఖ

హైదరాబాద్,
తెలంగాణలో రాగల మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతుందని, ఒడిశా పూరీకి తూర్పు ఆగ్నేయ దిశలో 50 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని వాతావరణ కేంద్రం పేర్కొంది. వాయువ్య దిశగా పయనించి.. -మిగతా 2 లో

## బీమా పాలసీలపై జీఎస్టీ నిర్ణయంవాయిద



క్యాన్సర్ మందులపై జీఎస్టీ 5శాతానికి తగ్గింపు
స్నాక్స్‌పై 18 శాతం నుంచి 12 శాతానికి కుదింపు
జీఎస్టీ మండలి భేటీలో నిర్మలా సీతరామాన్ నిర్ణయం

న్యూఢిల్లీ,
జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వాయిదా పడింది. నవంబర్‌లో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం వెలువడనుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో భేటీ అయిన 54వ జీఎస్టీ మండలి.. ఈ అంశంపై మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే భేటీలో క్యాన్సర్ ఔషధాలపై, స్నాక్స్‌పై జీఎస్టీ తగ్గిస్తూ నిర్ణయం వెలువడింది.
-మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# పర్యావరణహితంగా గ్రీన్ ఫార్మాసిటీ

(మొదటి తరువాయి)

అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో సీఎంతో పాటు పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలన్నారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మా సిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సీఎం తెలిపారు. ఔషధాల తయారీ కంపెనీలు, బయోటెక్ అండ్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని అభిప్రాయపడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయనాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్ కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు.

# తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం

(మొదటి తరువాయి)

వెంకట్రావుల ఎమ్మెల్యే పదవులు ఊడటం ఖామన్నారు. పార్టీ మారిన అన్ని నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని, మొదటి నుంచి ఇదే విషయాన్ని చెబుతున్నామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటూనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. న్యాయస్థానాల్లో, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యమన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ తప్పకుండా గెలుస్తుందన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర శాసన సభాపతి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని ఆశిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు.

# సికింద్రాబాద్, చర్లపల్లి స్టేషన్ల అభివృద్ధి

(మొదటి తరువాయి)

మిషన్ మోడ్‌లో పూర్తవుతోందన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ తో పాటు లైన్ల ఎలక్ట్రిఫికేషన్ పనులు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయని లేఖలో వివరించారు. ఇందులో భాగంగానే.. నగరంలో ఉన్న సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని.. నగర శివార్లలోని చర్లపల్లిలో రూ.415 కోట్లతో కొత్త రైల్వే టర్మినల్ నిర్మాణం వేగవంతంగా పూర్తవుతోందన్నారు. హైదరాబాద్‌కు సంబంధించిన ప్యాసింజర్, గూడ్స్ రైళ్ల రాకపోకలకు చర్లపల్లి రైల్వే టర్మినల్ కేంద్రం కానుందన్నారు. దక్షిణమధ్య రైల్వే కేంద్రమైన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను రూ.715 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయిలో తీర్చిదిద్దుతున్న విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే ఏడాది చివరి నాటికల్లా అత్యాధునిక వసతులతో ప్రజలకు ఈ రైల్వే స్టేషన్‌ను అంకితం చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. అయితే రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులు వచ్చి, పోయే మార్గాలు చాలా ఇరుకుగా ఉన్నాయని గుర్తు చేశారు. రేత్తి÷ల్ బస్ స్టేషన్, ఆల్ఫా హోటల్ మధ్యనున్న రోడ్డు ఇరుకుగా ఉన్న కారణంగా.. రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో చొరవచూపాలని ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేపడుతున్న చర్యలకు ఈ సహకారం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

(మొదటి తరువాయి)

ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి బాధితుని వరకు సహాయం అందిస్తామని ప్రకటించారు. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రిసలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్య, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి ప్రతిపాదించే నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రాంతాలలో ఎనుమరేషన్ కూడా పక్కాగా జరగాలని సూచించారు. ఆయా శాఖల పరంగా జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 33 మంది మృతి చెందారని ఇందులో ప్రధానంగా ఖమ్మంలో 6 మంది, కొత్తగూడెంలో 5 మంది, ములుగులో 4 మంది, కామారెడ్డిలో ముగ్గురు, వనపర్తిలో ముగ్గురు చనిపోయారని అధికారులు మంత్రికి వివరించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్లు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. వీటిని వెంటనే గుర్తించి బాధితులకు రూ. 5 లక్షల రూపాయలతో ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు.

# చివరి దశకు వరదలపై యుద్ధం

(మొదటి తరువాయి)

న్ని ప్రయత్నాలు చేసినా కొన్ని సందర్భాల్లో చివరి వ్యక్తికి సహాయం చేయలేకపోయామని అన్నారు. బోట్లు ద్వారా ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టించే కుట్ర పన్నారని విమర్శలు చేశారు. మొన్నటి వరకూ ఇసుక దొంగ వ్యాపారం చేసిన బోట్లను, ప్రజలను ముంచేందుకు పంపించారని ఆరోపించారు. గత ఏడాది ఇదే రోజు ఏ ఆధారం లేకుండా అక్రమ కేసులో నన్ను వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేసింది. ఆ రోజు ప్రజలంతా నా వెంట నిలిచారు. నా పట్ల అంత ఆదరణ చూపిన ప్రజల కోసం నా జీవితం అంకితం చేసి పని చేస్తా. నన్ను ఏ పేరుతో పిలిచినా పలుకుతూ, వారి మధ్యే ఉండి పని చేస్తా. ఈ రోజు ప్రజలకు కష్టం వస్తే నేనూ వారి మధ్య ఉన్నా. ఆ రోజూ బస్సులోనే ఉన్నా, ఈ రోజూ బస్సులోనే ఉన్నా. ప్రజల ముఖాల్లో నవ్వు చూద్దామనుకుంటుంటే, ఒక్కో ఇంట్లో ఒక్కో విషాద ఘటన ఉంది. అర్బన్ కంపెనీ సాయంతో పాడైన అన్ని వస్తువులు బాగు చేయిస్తున్నాం. ఈ యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచుతాం. ప్రజలు నిలదొక్కు కునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జఠిలమైన సమస్యను సమన్వయంతో ప్రణాళికతో జాగ్రత్తగా పరిష్కరిస్తున్నామని అన్నారు. ఆప్కో, ఇతరత్రా దగ్గర ఎన్ని బట్టలు ఉంటే అన్నీ తెప్పించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంటిలో ఉండే వారికి తలా ఒక జత బట్టలు ఇస్తామని అని మాటిచ్చారు. ఆప్కో లేదా ఇతర సంస్థల నుంచి వెంటనే దుస్తులు తెప్పించి ఇచ్చే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉంటే.. సోమవారం సాయంత్రం వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించారు. విజయవాడలోని ఉర్మిలా నగర్, కవేలా సెంటర్, సింగ్ నగర్, పైపుల రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి.. వరద బాధితులను పరామర్శించారు. ' ఒక్కో ఇంటికి ఒక్కో జత బట్టలు ఇస్తాము. చాలామంది బట్టలు పోయాయి అని చెబుతున్నారు. చెడిపోయిన వస్తువులను బాగు చేసేందుకు అర్బన్ కంపెనీకి బాధ్యతలు అప్పగిస్తాం. ఇన్సురెన్స్ క్లయిమ్ పెడితే వెంటనే ఇప్పిస్తాం. కాల్స్‌కు రెస్పాండ్ కావాలి. మీరు ఫీడ్ బ్యాక్ ఇస్తేనే మాకు నాణ్యమైన సేవలు అందించేందుకు వీలుంటుంది ' అని వరద బాధితులకు సీఎం సూచించారు. ఇదిలావుంటే ఇటీవల ప్రకాశం బ్యారేజీకి బోట్లు ఢీకొన్న ఘటనపై అధికారులు సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పించారు. ఈ ఘటనలో కుట్రకోణం ఉందని తెలిపారు. డ్యాంను ఢీకొన్న బోట్లు వైసీపీ నేతలు, కార్యకర్తలవేనని నిర్ధారించారు. వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరుల బోట్లుగా గుర్తించినట్లు వెల్లడించారు. ఇసుక అక్రమ తవ్వకాలకు నందిగం సురేష్, ఉషాద్రికి చెందిన బోట్లనే వినియోగించుకునే వారని చెప్పారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య తీసుకోండి

(మొదటి తరువాయి)

వేటు వేయాలని హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. భారాస, భాజపా నేతలు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ మారిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై వేటు వేయాలని భారాస నేతలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానందగౌడ్ పిటిషన్ వేశారు. దానంపై అనర్హత వేటు వేయాలని భాజపా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. వీటన్నింటిని కలిపి హైకోర్టు విచారించగా.. సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను స్పీకర్ పట్టించుకోవడం లేదంటూ పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. ఇదిలాఉంటే.. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పార్టీ దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి పై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో పాటు.. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో పాటు పలు రాష్ట్రాల్లోని న్యాయస్థానాల తీర్పులను, ఫిరాయింపు చట్టం నిబంధనలను కోర్టు దృష్టి తీసుకెళ్లారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం.. పలు దఫాలుగా వాదనలు విన్నది. అనంతరం తీర్పును సోమవారం ఉదయానికి వాయిదా వేసింది. ఈ కేసులో హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందోనని అంతా ఉత్కంఠగా ఎదురు చూశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది న్యాయస్థానం. స్పీకర్ కార్యాలయం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్న ఉత్కంఠ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలుగుతోంది.

# భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు

(మొదటి తరువాయి)

నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలను గుర్తించినట్లు పేర్కొంది. అతడిని పాజిటివ్‌గా నిర్ధారించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. పరీక్ష ఫలితాల్లో రోగిలో వెస్ట్ ఆఫ్రికన్ క్లాడ్ 2 ఔనీలీ వైరస్ ఉన్నట్లు గుర్తించామని చెప్పింది. అయితే ఈ ఏడాది మంకీ పాక్స్ సంబంధించి భారత్‌లో ఒక్క కేసు మాత్రమే నమోదైందని.. తొలిసారి దేశంలో 2022లో 30కిపైగా కేసులు వెలుగు చూశాయని అధికారులు తెలిపారు. ఈ కేసు.. 2022లో నమోదైన 30 కేసుల మాదిరిగానే అంత ప్రమాదకారి కాదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. పూనీలీ క్లాడ్ 1 ఆరోగ్య అత్యవసర స్థితికి సంబంధించిన వైరస్ కాదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివరించింది. అయితే ఇది సోకిన వ్యక్తి ఔనీలీ తీవ్రతను ఎదుర్కొంటున్న దేశం నుంచి ఇటీవల ప్రయాణించిన ఓ యువకుడని తెలిసింది. ప్రస్తుతం అతడిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం రోగి పరిస్థితి నిలకడగా ఉందని.. ఆరోగ్య సమస్యలేవీ లేవని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో వివరించింది. ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తున్న ఎంపాక్స్ వ్యాధిపై కేంద్రం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది

# తెలంగాణకు భారీ వర్షసూచన

(మొదటి తరువాయి)

రాబోయే మూడుగంటల్లో ఒడిశా తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఒడిశా మీదుగా వెళ్తూ అదే తీవ్రతను కొనసాగిస్తూ సోమవారం అర్ధరాత్రి వరకు వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పింది. రాబోయే 24 గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని వివరించింది.

# బీమా పాలసీలపై జీఎస్టీ నిర్ణయంవాయిద

(మొదటి తరువాయి)

అనంతరం సమావేశం వివరాలను విలేకరుల సమావేశంలో మంత్రి వెల్లడించారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్న వేళ ఈ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వెలువడుతుందని అందరూ ఆశించారు. దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మండలి.. మంత్రుల బృందానికి ఆ బాధ్యతను అప్పగించింది. బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందానికే ఈ బాధ్యతనూ కట్టబెట్టింది. కొంతమంది కొత్త సభ్యులు ఈ బృందంలో చేరతారని, అక్టోబర్ చివరి నాటికి నివేదిక సమర్పిస్తారని నిర్మలా సీతారామన్ తెలిపారు. దీనిపై నవంబర్‌లో జరిగే భేటీలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. క్యాన్సర్ ఔషధాలపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ రేటును 5 శాతానికి తగ్గిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. స్నాక్స్‌పై 18 శాతం నుంచి 12 శాతానికి జీఎస్టీని తగ్గిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 2026 మార్చి తర్వాత జీఎస్టీ పరిహార సెస్సు కొనసాగించాలా? వద్దా? అనే అంశంపైనా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, ఆన్‌లైన్ గేమింగ్‌పై జీఎస్టీ అంశాలపైనా చర్చించినట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినోల స్థితిగతులను సమావేశంలో ప్రదర్శించామన్నారు. 'క్యాసినో ఆదాయం 30శాతం పెరిగింది. ఆరోగ్య బీమాపై మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదికను సమర్పిస్తుంది.

# కాళోజీ జీవితం అందరికీ ఆదర్శం

**-పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బాల కిషన్**
**-జెడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
ప్రజాకవి కాళోజీ నారాయణరావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బాల కిషన్ అన్నారు. కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బాల కిషన్ మాట్లాడుతూ కాలేజీ తెలుగు భాషకు చేసినటువంటి సేవను గుర్తు చేస్తూ తెలుగు భాష అంటే అమ్మ భాష అని మాతృభాషలో బోధన విద్యాభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు.తెలంగాణ యాసకు ప్రపంచస్థాయి గుర్తింపు తేవడంలో కాళోజీ చేసిన విశేష కృషి గొప్పదని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సారయ్య భౌతిక దేహానికి టిఆర్ఎస్ నాయకుల నివాళి



**తరంగాలు ప్రతినిధి /రాయపర్తి :**
రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు గుంటుక శ్యామ్ సుందర,నగేష్,రాజు తండ్రి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుక సారయ్య అనారోగ్యం తో మృతి చెందాడు.మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల బిఆర్ఎస్ నాయకులు వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,గ్రామ మాజీ ఉప సర్పంచ్ ,కొమ్ము రాజు,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్, గ్రామ యూత్ అధ్యక్షులు ఎండి షాహారాజ్ పాషా,గ్రామ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ మైను పాషా, గ్రామ యూత్ ప్రధాన కార్యదర్శి గుంటుక హరీష్, మండల యూత్ నాయకులు కొమ్ము కుమార్,యాట మహేష్, అడ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని బీసీ హాస్టల్ వార్డెన్లు

**-బినామీలతో వర్క్ చేయిస్తున్న వర్కర్లు**
**-పై అధికారులతో కుమ్మక్కైన హాస్టల్ వార్డెన్లు వర్కర్లు**
**-ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్ లపై మరియు వర్కర్ల పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మండిపడ్డారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ హాస్టల్ వార్డెన్లు లు మరియు వర్కర్లు పై అధికారులతో కుమ్మక్కై వారి అండదండలతో విచ్చలవిడిగా విధులకు హాజరుకాకుండా బినామీలను పెట్టుకొని జీతాలు తీసుకుంటూ వాళ్ళు వేరే పనులు చేసుకుంటూ కాలయాపన చేస్తున్న తీరు కనబడుతున్నది అదేవిధంగా వర్కర్లే వార్డెన్ లాగా ప్రవర్తిస్తూ వార్డెన్లు పై అధికారులుగా ప్రవర్తిస్తూ విద్యార్థులను మభ్యపెట్టి సరిగా విధులకు హాజరు కాకుండా ఉంటున్నారు విధులకు హాజరు కాకుండా బయట రియల్ ఎస్టేట్ చేస్తూ వేరే వ్యాపారాలు చేస్తూ బినామీలను పెట్టుకొని పని చేస్తున్నారు ఇదంతా కూడా చూస్తూ నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులను తక్షణమే విచారణ చేపట్టి విధులకు సమయపాలనకు అనుగుణంగా హాజరయ్యేలా చూడాలని అన్నారు లేని ఎడల వారిని తక్షణమే పదవుల నుండి తొలగించి వేరే వాళ్లకు కేటాయించాలని అన్నారు అదేవిధంగా మెనూ మెనూ పాటించకుండా విద్యార్థులు లేకున్నా కూడా ఉన్నట్టు హాజరు శాతం వేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు మరియు హాస్టల్ ఇన్చార్జిలకి ఇవ్వకుండా రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని అన్నారు లేని ఎడల పెద్ద ఎత్తున భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఖమ్మం వరద బాధితులకు (జెసిజిఎం)ట్రస్ట్ చేయూత

**-ఫౌండర్:బొల్లెపోగు అప్పారావు**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణ రాష్ట్రంలో గత 15 రోజుల నుండి తుఫాను తాకిడికి రాష్ట్రం అతలాకుతలమవ్వతున్న సంగతి తెలిసిందే.ఈ సమయంలో ఖమ్మం మున్నేరు వరద పరివాహక ప్రాంతాల్లో మున్నేరు వరద తాకిడికి ఖమ్మం అతలాకుతులమైపోయింది.ఆ వరదకి ఇండ్లే కాదు, ఇండ్లలో ఉన్న సామాన్లు ఫ్రిజ్లు, కూలర్లు, కట్టు బట్టలు, వండుకునే గిన్నెలు తో సహా వరదలో కొట్టుకొని పోయి నిస్సహాయులుగా మిగిలిపోయారు. వరద పరివాహక ప్రాంతాల ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించారు.ఈ సమయంలో ఎవరైనా సహాయం చేస్తారని వరద బాధితులు ఎదురుచూస్తూ ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మేము సైతం ఉన్నామని జీసస్ క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్ & ట్రస్ట్ (జెసిజిఎం) ట్రస్ట్ ఫౌండర్:బొల్లెపోగు అప్పారావు & మణి లు వరద బాధితులకు తమ వంతు కర్తవ్యం గా కొంత చేయూతనిచ్చి బట్టలు పంపిణీ చేశారు.

# పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన రాజనాల



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
నూతన తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి. శ్రీహరి మాట్లాడుతూ కష్టపడ్డ ఫలితం ఎన్నడూ మరవని పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ పదవికి సహకరించిన ఏఐసీసీ అధిష్టానం మరియు సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ జిల్లాలో శాసనసభ్యులు, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పోలేపాక ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

# అమర కళాకారుల సంస్కరణ సభ

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
తెలంగాణ ప్రజానాట్య మండలి వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో అమర కళాకారుల సంస్కరణ సభ శివనగర్ తమ్మెర భవన్ లో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షురాలు బత్తుల సుప్రియ అధ్యక్షతన జరిగింది. ఈ అమర కళాకారుల సంస్కరణ సభకు తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు,జిల్లా నిర్మాణ బాధ్యులు గన్నారపు రమేష్ ముఖ్య అదితిగా హాజరై మాట్లాడుతూ సుద్దాల హనుమంతు ఒక చేత పెన్ను ఒక చేత గన్ను పట్టి తన ఆట పాటలతో కవిత్వంతో నిజాం పాలకులను ఎదిరించి ప్రజా పోరాటానికి ఒక ఊపును తీసుకొచ్చారని అన్నారు.సుద్దాల హనుమంతు నిజాం పాలనకు వ్యతిరేకంగా గ్రామాల్లో భూస్వాముల దాస్తికను ఎండ కట్టడంలో ఒక్క దిక్సూచిగా పనిచేశాడు. పాటను ఆ విధంగా మలిచి పాలకుల గుండెల్లో గురిపెట్టిన సుద్దాల హనుమంతు పాటలు నిజాం వ్యతిరేక పోరాటం చేస్తున్న విప్లవకారుల పెదాల పైన అలకగా నర్తించేది.ఆయన కవిత్వంలో ఆవేశం ఏంటవుందో ఆలోచన తో పాటు సామాజిక స్పృహ ఉండేదన్నారు. సామాజిక స్పృహలో ఆవేశంగా అర్థవంతంగా చేసే ఆలోచనె సుద్దాల కవిత అని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీర గాథలను పాడుతూ భార్యాభర్తలు ఇద్దరు గుండాల భూస్వామ్య జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం నడిపిన చిన్నబోయిన అప్పన్న కమలమ్మ వారి వీర గాథలను కొనియాడారు. ప్రజా వాగ్దయకారుడు ఎండి నిస్సార్ పండు వెన్నెలలో వెన్నెలలోన పాడేటి పాటలేమాయే అనేక పల్లె పాటలతో ప్రజలను చైతన్యవంతం చేశాడని గుర్తు చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీర గాథలను పాడుతూ ఎల్లమకంటి శ్రీనివాస్ తన భార్య సుజాత ఉద్యమంలో పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర కృష్ణ, ఎండి మున్ని,కోయిల సాంబలక్ష్మి,కలమంచి చిన్న యాదగిరి, అమ్ముడాల సుమలత,బోళ్ల వసంత,కుంట శాంతి, ఏనుగుతల లలిత, నీరటి రజిత,ముత్యాల శ్రీలత, దాడి శ్రీ కన్య,కామెర విమల,బొమ్మ కంటి స్వప్న,సీనియర్ కళాకారులు నా మోజు వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.







# జర్నలిస్ట్ సమ్మయ్య సేవలు మరువలేనివి

**-జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**
**-జర్నలిస్టు సమ్మయ్యకు ఘన నివాళి**
**-సమ్మయ్య కుటుంబ సభ్యులకు టియూడబ్ల్యూజే (టిజెఎఫ్) ఆర్థికసాయం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సీనియర్ జర్నలిస్ట్ వార్త ఖమ్మం కార్పొరేషన్ రిపోర్టర్ అబ్బుగాని సమ్మయ్య (48) సేవలు మరువలేనివని, ఆయన మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పేర్కొన్నారు.అనారోగ్య సమస్యతో సమ్మయ్య అకాల మరణం బాధాకరం.విషయం తెలుసుకున్న యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో ముస్తఫా నగర్ లో ఉన్న సమ్మయ్య నివాస గృహానికి వెళ్లి సమ్మయ్య భౌతికకాయంపై పూలమాలలు వేసి ఘనమైన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య కుటుంబ సభ్యులకు 12,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్టుగా అందరికీ సమ్మయ్య సుపరిచితులని, అందరితో కలివిడిగా ఉంటూ మంచి పేరు సంపాదించిన సమ్మయ మృతి చెందడం బాధాకరమని కొనియాడారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అల్లం నారాయణ,మారుతి సాగర్ లు స్పందించి సమ్మయ్య కుటుంబానికి అండగా ఉండాలని ప్రభుత్వం పరంగా అందాల్సిన సహాయాన్ని సకాలంలో అందించే విధంగా కృషి చేయాలని జిల్లా నాయకత్వాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నాయకులు వెంకటకృష్ణ, సాయి, రవీందర్, లక్ష్మణ్, డెస్క్ జర్నలిస్టులు ప్రసాద్, శివ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా యంఎల్ హెచ్ పి ఆర్.సుహాసిని ఆధ్వర్యంలో 82 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాధవి, ఆశా వర్కర్లు తాడూరి కనక లక్ష్మి, మల్లం నాగలక్ష్మి, శాల్వ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో భద్రతా చర్యలు బలంగా ఉండాలి

**-ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్**



**తరంగాలు/ మిర్యాలగూడ ప్రతినిధి** దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్నత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బి ఎల్ అర్ మరియు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. పవర్ ప్లాంట్ లో చోరీ జరగడం ఇది రెండవ సారి భద్రత కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారు.. దీనికి కారణం అయిన ప్రతిఒక్కరిపై కఠినమైన చర్యలు తీసుకుంటాము .. అలాగే మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు బలంగా ఉండాలి అని అధికారులకు సూచించారు.. ఇది ప్రభుత్వం ఖజానా అంటే ప్రజలది ప్రజల ధనాన్ని దొచ్చుకోకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులది అంటే మనదే.. గత పాలనలో జరిగిన పొరపాట్లను జరగకుండా. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాలని అన్నారు.. మరో సారి ఇలాంటి ఘటనలు జరిగితే ప్రతిఒక్కరిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో పవర్ ప్లాంట్ ఎస్సీ , ఇతర ఉన్నత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

## కామ్రేడ్ మావో పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి

**-సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** తాడిత, పీడిత ప్రజలంతా కామ్రేడ్ మావో పోరాట స్ఫూర్తితో ఉద్యమించి, దేశంలో నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని సాధించుకోవాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు.సోమవారం హన్మకొండలోని బస్టాండ్ సెంటర్ లో మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు,చైనా విప్లవ రథసారధి కామ్రేడ్ మావో 48వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ దేశంలోని ఏడు దశాబ్దాల పార్లమెంటరీ పాలనలో ప్రభుత్వాలు ప్రజలకు కనీసం ఉచితంగా నాణ్యమైన విద్య ,వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ,రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా,ఆదాని,అంబానీ, టాటా,బిర్లా లాంటి పెట్టుబడి దారుల ఆర్థిక దోపిడికి వత్తాసు పలుకుతున్నారనిఅన్నారు. ప్రభుత్వా లు అసెంబ్లీలో, పార్లమెంట్లలో చేసే చట్టాలు సంస్కరణలు దేశ ప్రజలను పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావుల నుండి బయట పడేయలేక పోతున్నాయని, ప్రజల కనీస మౌలిక సమస్యలు తీర్చలేక పోయాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడాలని, చైనాలో మావో నిర్వహించిన తరహాలో దేశంలో పోరాటాలను నిర్వహించి అసమానతలు లేని సమ సమాజాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు అర్షం అశోక్, మైదం పాణి, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు నేలకులీన ఇల్లు

**-తప్పిన ప్రాణ నష్టం**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ నెక్కొండ** గత పది రోజులుగా విపరీతంగా కూర్చున్న వర్షాలతో గోడలు నాని ఇల్లు కూలిన సంఘటన వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికరలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వరంగం టి కమలమ్మ వితంతు వృద్ధురాలు, ఇల్లు గోడలు నానడంతో పరిస్థితి ముందుగానే పసిగట్టి వేరే వాళ్ల ఇంట్లోకి వెళ్లిపోయి అక్కడే తల దాచుకూంటుంది. సోమవారం ఉదయం తెల్లవారుజామున గోడలు వర్షాలతో తడవడంతో ఇల్లు తో సహ కూలిపోయింది. దీంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు , కమలమ్మకు ఒక కొడుకు తాను బతుకుదేరువు కొసం హైదరాబాదులో కూలి చేస్తూ బతుకుతున్నట్టుగా సమాచారం ,నిరుపేద వృద్ధ వితంతు రాలీని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు పత్రిక ముఖంగా కోరినారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:** సెప్టెంబర్ 9 ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఖానాపురం కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ పసుల . మేనక,చంద్రుగొండ జెడ్పి హెచ్ ఎస్ స్కూల్ అసిస్టెంట్ కనకం. పున్నం చందర్ ను నెక్కొండ మండల కేంద్రంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ లో వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి ముఖ్య అతిథి గా విచ్చేసి శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన గౌరవప్రదమైన విద్యార్థులను ఉన్నతమైన స్థాయిలో తీర్చిదిద్ది అభివృద్ధి చేయడంలో ఉపాధ్యాయుల కృషి చాలా గొప్పదని అన్నారు.తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క జీవిత ఎదుగుదలకు కృషి చేయడం జరుగుతుందన్నారు. దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ . ఈదునూరి వెంకటేశ్వర్లు, దళిత సీనియర్ నాయకులు కొంగర సూర్యారావు, ప్రముఖ కవి మందుల పరమాత్మ, ఎమ్మార్పీఎస్ టీఎస్ నెక్కొండ మండల అధ్యక్షులు తడుగుల జనార్ధన్,మనుబోతుల మల్లయ్య, కనకం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం తెలంగాణ ప్రజాకవి పుట్టుక నీది చావు నీది – బ్రతుకంతా దేశానిది అని నినదించిన కాలోజీ నారాయణ రావు, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని, రాజకీయ, సామాజిక చైతన్యాల సమహారం, నిజాం అరాచక పాలనకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలమెత్తిన ప్రజాకవి కాలోజీ అన్నారు.తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి, తన కవిత్వంలో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించాడన్నారు. తెలంగాణ ప్రజల గోసే కాళోజి కవిత్వం అన్నారు. తెలంగాణ మండలికానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. కాళోజి జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవాలని నిజంగా ఆయనకు మనం ఇచ్చే గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్ గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా దినోత్సవం

**-డాక్టర్ కాళోజీ నారాయణ రావు జయంతి**





**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటీకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ మాతృభాషా దినోత్సవము మరియు డాక్టర్ కాళోజీ నారాయణ రావు జయంతి ( సెప్టెంబరు 09 ) సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు పూలమాలలను వేశారు. విద్యార్థులు తెలంగాణ మాతృభాష తెలుగులోని మొదటి అక్షరాల రూపంలో తెలుగు భాష ఆవశ్యకతను తెలియజేచారు. ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న మాట్లాడుతూ డాక్టర్ కాళోజీ ఆలోచనలను, అభ్యుదయ భావాలను సమాజం మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి , వరప్రసాద్, శ్రీనివాస చారి , అనురాధ ,వెంకటేశంలు పాల్గొన్నారు.

## ఇరు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ ఇటివల మరణించిన మాజీ సర్పంచ్ మాధవరెడ్డి తండ్రి వారి కుటుంబాన్ని మరియు దయ్యాల మల్లయ్య యాదవ్ కుటుంబాన్ని స్వగ్రామమైన పారుపల్లిలో సోమవారం రోజు పరామర్శించారు.వీరితోపాటు పారుపల్లి తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# టీఎస్ఐఐసీ కాలనీ లో గణేష్ నిమర్జణ వేడుకలు



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డిపో సమీపంలో ఉన్న టీఎస్ఐఐసీ కాలానీలో "మణికంఠ ఫైర్ ఏజెన్సీ" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహ నిమర్జణ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కరుణాకర్,శ్రీధర్, రామకృష్ణ, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మిత్రులు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేసారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**

వరంగల్ నగరంలోని మహేశ్వరి గార్డెన్స్ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు-2024 ప్రారంభోత్సవ కార్యక్రమంలో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ బూర నర్సయ్య గౌడ్ తో పాటు బిజెపి నాయకులు,వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యత్వ సహా ప్రముఖ్ మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, సభ్యత్వ జిల్లా ఇన్చార్జి పాపారావు, సభ్యత్వ సహా ఇన్చార్జి పాపన్న, మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కుసుమ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా పదాధికారులు, ప్రజాప్రతినిధులు,వివిధ మోర్చ నాయకులు, మండల డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# దశరథ రామారావు చిత్రపటానికి ఆరూరి నివాళి



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**

వరంగల్ నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ దశరథ రామారావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మ కార్యక్రమానికి బిజెపి నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మర్థినేని ధర్మారావు, జలగం రంజిత్, స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కేసముద్రం లోని కల్వర్టులను పరిశీలించిన అధికారులు



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కేసముద్రంలోని అనేక ప్రాంతాలు జలమయం అవడంతో కల్వర్ట్ ను ఎస్ ఈ అజయ్ కుమార్,ఈ ఈ విద్య సాగర్ పరిశీలించారు. ఓకసముద్రం పట్టణ పరిధిలో తెలంగాణ స్తూపం వద్ద కల్వర్ట్ ను పూర్తిస్థాయిలో విస్తృత పరచడానికి వరద నీరు వెళ్లేల నిర్మించాలని స్థానిక ప్రజలు కోరగా,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్ లు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు కల్వర్ట్ నూ పరిశీలించిన అనంతరం అధికారులు మాట్లాడుతూ త్వరలోనే పూర్తిస్థాయిలో పూర్తి చేస్తాం అని స్థానిక ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్లం నాగేశ్వరరావు,రావుల మురళి,అల్లం గణేష్,స్థానిక ప్రజలు వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం!

**-పూర్వ విద్యార్థుల సమ్మె ళనంలో వక్తలు ఉద్ఘాటన రెండు విలక్షణ పుస్తకాలు ఆవిష్కరణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

యస్ఆర్ బిజీయస్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం నిర్వహించినట్లు సమ్మేళనంలో పాల్గొన్న వక్తలు ఉద్ఘాటించారు.స్థానిక ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైన అపూర్వ సమ్మేళనంలో పెద్దసంఖ్యలో కళాశాల పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తొలుత సయ్యద్ ఇస్మాయిల్ ఆద్వర్యంలో కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణరావు 65వర్ధంతిని ఆయన విగ్రహానికి పూర్వ విద్యార్థులందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు అమరులైన కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులకు నివాళులు అర్పిస్తూ యస్.మణిభూషనాచారి తీర్మానం ప్రవేశపెట్టగా సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. అనంతరం ఈ కార్యక్రమంకు అద్యక్షత వహించిన కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అద్యక్షులు నల్లమోతు తిరుమలరావు మాట్లాడుతూ కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందించడానికి పూర్వ విద్యార్థి సంఘం గత ఏడాది గా కృషి చేసిందన్నారు. మానవీయవిలువలు పెంపొందించడమే ద్యేయంగా తమ సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆటంకాలు ఎదురైనా సమావేశంకు హాజరైన పూర్వ విద్యార్థులను ఆయన ప్రశంశించారు. సమావేశంలో అతిథిగా పాల్గొన్న డిల్లీ ఇగ్నోప్రోపెసర్ యం యస్ సీనం రాజు మాట్లాడుతూ యస్ఆర్ బిజీయస్ఆర్ కళాశాల గొప్ప చరిత్ర, సంస్కృతిని సృష్టించిందని అన్నారు. కళాశాల అబివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని కోరారు. సంఘం ప్రదాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 13రకాలపిజీ కోర్సులు కళాశాలలలో ఉన్నా,అద్యాపకులున్నా ఒక్క తరగతిగది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకోర్టు, ఐటి హబ్ తరలించేపక్షంలో ఆభవనాలు కళాశాలకు కెటాయించాలని కోరారు. కళాశాలపూర్వ విద్యార్థి సంఘం కళాశాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలపరిష్కారం దిశగా ఆలోచిస్తుందన్నారు. హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకరరావు మాట్లాడుతూ కళాశాల ప్రగతిశీల వారసత్వంను అందించిందని కొనియాడారు. భరత్ విద్యాసంస్థలు అధిపతి శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆనాడు కళాశాల అందించిన మానవీయ విలువలు కొనియాడారు. అనంతరం సభలో"అఖండ జ్ఞానజ్యోతి గెంటేల నారాయణరావు", "చదువులమ్మ ఒడిలో జ్ఞాపకాలం!" పుస్తకాలను వేదికపై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంను నాళ్ళ బానూచందర్, గోపి శెట్టి వెంకటేశ్వరరావు, ఊడుగు వెంకటేశ్వర్లు నిర్వహించారు. రెండు పుస్తకాలు కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థి నాయకుడు, ప్రముఖ యాంకర్ పూజారి గణాశంకర్ రూపొందించిన డాక్యుమెంటరీని అతిధులు ప్రారంబించారు. కట్టెకోల చిన నరసయ్య కళాశాలలోని జ్ఞాపకాలను వివరిస్తూ కళాశాల ఇచ్చిన స్ఫూర్తితో సామాజిక స్పృహ కలిగిన మంచి జీవితాన్ని గడిపేందుకు దోహదపడిందని అన్నారు. కళాశాల జ్ఞాపకాలపై కలలు పంచిన జీవితం శీర్షికన తను రచించిన కవితను ఆలపించారు.అపూర్వ సమ్మేళనంకు పెద్దసంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థులు తమ మిత్రులతో జ్ఞాపకాలు పంచుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు మల్లం రమేష్ మాట్లాడి బొమ్మ విన్యాసాలు ప్రదర్శించారు. యం.పుల్లయ్య, కాల్వకట్ట జాన్, రచయిత దీకొండ చంద్రకళ, రిటైర్ న్యాయమూర్తి మాదార్, తదితర పూర్వ విద్యార్థులు ప్రసంగించారు.

# పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన


**-జాతీయ మహానంది అవార్డు గ్రహీత,వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**

వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పొనుగోటి గోపాల్ పదవి విరమణ సందర్భంగా దుగ్గొండి మండలం గిర్ని బావి ఫంక్షన్ హాల్లో పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జాతీయ మహానంది అవార్డు గ్రహీత,వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య హాజరై డాక్టర్ గోపాల్ డాక్టర్ భారతి వారి చేతుల మీదుగా ఫంక్షన్ హాల్ ఆవరణలో నేరేడు పండ్ల మొక్క నాటడం జరిగింది.వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ ఆదర్శ దంపతులు నిండు నూరేళ్లు కలిగి ఉండాలని భగవంతుని వేడుకొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వర్గీయ కాళోజీ నారాయణ రావుకి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**

ప్రజా కవి,పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా నివాళులు అర్పించారు. అసెంబ్లీ లో కాళోజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా తెలంగాణ భాష, సాహిత్యానికి కాళోజీ చేసిన సేవలను స్మరించుకున్నారు.

# బిసిలకూ పెద్ద పీటవేస్తున్న పార్టీ కాంగ్రెసు పార్టీ



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు , తాజా మాజీ వార్డు సభ్యులు పెద్దగాని వెంకటయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు పెద్ద పీట వేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు . బీసీ నాయకుడైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి శాసన మండలి సభ్యులుగా , పీసీసీ అధ్యక్షులుగా నియమించి బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఏ ఐ సి సి పెద్దలకు , పీసీసీ పెద్దలకు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , ఉత్తమ్ కుమార్ రెడ్డికి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలిపారు . బీసీ కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు .

# బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలం తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం రోజు తిమ్మాపూర్ నుండి కీసరకు వరకు బస్సు సౌకర్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి నారాయణరావు జయంతి మిర్యాలగూడలో ఘన నివాళి




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రానికి, ప్రజల ఆకాంక్షలకు తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని, మిర్యాలగూడ పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్, నియోజకవర్గ అధ్యక్షులు జి. మహేష్, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి పి. శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ రవి నాయక్, మహేష్ నాయుడు, కిరణ్ దేవకి, సాయి, బిమ్లా నాయక్, విష్ణు, ఫయాజ్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా కవి కాళోజి నారాయణరావు ప్రత్యేకతలను వివరిస్తూ, "కాళోజి తన కవిత్వం ద్వారా రాష్ట్ర ఆకాంక్షలను కదిలించారు. ఆయన కవిత్వం ఎంతోమందికి స్ఫూర్తినిచ్చి, ఉద్యమాలకు పునాదిగా నిలిచింది. ఆయన సేవలను మేమెప్పటికీ మరువలేం," అని టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ అన్నారు.ఇక ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నాయకులు కూడా కాళోజి జీవితం, రచనలు, మరియు తెలంగాణ కోసం చేసిన త్యాగాలను ప్రస్తావించారు.

# సేవా గుణం కలిగి ఉండడం మంచి లక్షణం

**-ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో దామోదర్,ఎస్సై మురళీధర్ రాజ్**
**-సంతోష్ నగర్ కట్ట వీధిలో 110 కుటుంబాలకు బియ్యం పంపిణీ**
**-మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్**



**తరంగాలు/ ప్రతినిధి కేసముద్రం:** ఆపదలో ఉన్న సాటి మనుషులకు అపర్ణ హస్తం అందించడమే మానవత్వానికి సరైన అర్థమని అది కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ నిరూపిస్తున్నారని స్థానిక ఎమ్మార్వో దామోదర్,ఎస్ఐ మురళీధర్ లు అన్నారు. కేసముద్రం స్టేషన్ సంతోష్ నగర్ కట్ట లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిరస్యులైన బాధితులకు జాటోత్ సుజాత హరీష్ నాయక్ ప్రతి ఇంటికి 15 కేజీల బియ్యాన్ని సోమవారం నాడు 110 కుటుంబాలకు స్థానిక ఎమ్మార్వో,ఎస్సైల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాటోత్ హరీష్ నాయక్ వరద బాధితులకు అండగా ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పకృతి విపత్తుల వల్ల నష్టపోతున్న బాధితులకు హరీష్ నాయక్ ల చేయూత నివ్వాలన్నారు. మండల వ్యాప్తంగా జాటోత్ సుజాత హరీష్ నాయక్ సేవలు మరింత వ్యాప్తి చెందాలని



వారు కాంక్షించారు. వరద బాధితులకు అండగా నిలిచిన జాటోత్ సుజాత హరీష్ నాయక్ కు ఈ సందర్భంగా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంల మాజీ ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్,పోలెపాక నాగరాజు, తరల వెంకన్న,



గునిగంటి అశోక్, మిట్టగడుపుల జలంధర్, దేవేందర్ నాయక్, శోభన్,బద్య, సోమారపు మదర్, సుమన్, అరుణ్ రాథోడ్, మంగీలాల్,భాస్కర్, జగన్, చారి, సాయి, స్వరూప, రేణుక, పద్మ,లింగాల రమేష్, మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ హెచ్ ఎస్ పల్లెర్లలో కాళోజీ జయంతి కార్యక్రమం




**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు డాక్టర్ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పూలమాల వేసి తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కె శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అని చెప్పడమే కాకుండా వారి జీవితాన్ని తెలంగాణ ప్రజల కోసం అంకితం చేశారని విద్యార్థినీ విద్యార్థులు కూడా కాళోజీ అడుగు జాడల్లో నడవాలని అలాగే చెప్పినట్లుగా తెలంగాణ యాస, భాష సంస్కృతిని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ చాడ లక్ష్మి పాల్గొన్నారు. ఉపాధ్యాయులు వెంకట నర్సయ్య, పల్లె శంకర్, విజయ్ కుమార్ రెడ్డి, త్యాగరాజు చారి, పి శేఖర్, సమీనా బేగం, నాగమల్లు, రవీందర్, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన గుమ్మడవెల్లి రజనీకాంత్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన కేహెచ్ఆర్



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం ఉప్పలపహడ్ గ్రామంలో గుమ్మడవెళ్ళి సోమయ్య కుమారుడు గుమ్మడవెళ్ళి రజినీకాంత్ అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. వారి కుటుంబానికి బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో మాజీ సర్పంచ్ గుమ్మడవెళ్ళి మల్లయ్య 10,000? ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,మాజీ ఉప సర్పంచ్ తాళ్ళపల్లి రాములు, కురుమ సంఘం మండల నాయకులు చిన్నం శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు గుమ్మిడవెళ్ళి రామచంద్రయ్య, గుమ్మడివెల్లి మల్లయ్య, గుమ్మిడివెళ్ళి శివయ్య, గుమ్మడివెళ్ళి ముత్యం, గుమ్మడివెళ్ళి మారయ్య, గుమ్మిడివెళ్ళి నర్సయ్య, గుమ్మిడివెళ్ళి సురేష్,కొడిమాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా నియామకం అయిన సందర్భంగా శుభాకాంక్షలు



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన కాంగ్రెస్ నాయకుడు ఐనాల మహేందర్ రెడ్డి సతీమణి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ధీ శాలి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మరియు తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డిని ఆలేరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియామకం అయిన సందర్భంగా అదేవిధంగా గౌడ బిడ్డ కాటే పల్లి మాజీ సర్పంచ్ మాజీ బ్లాక్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పచ్చి మట్ల మధార్ గౌడ్ నీ మరియు గిరిజన ముద్దు బిడ్డ కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు పట్టు నాయక్ నీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకంకు సహకరించిన బడుగు బలహీన వర్గాల నాయకుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు నూతనంగా నియామకం అయిన వారికి హార్దిక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసిన తుర్కపల్లి మండల కాంగ్రెసు పార్టీ కార్యనిర్వాక అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్.

# ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో వైరా రిజర్వాయర్ లోతట్టు ప్రాంతాలు,మున్సిపాలిటీ లోని నాలుగో వార్డ్ లో వరద ముంపు గురైన కాలనీలను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. వరద ముంపు ప్రాంత వాసులతో మాట్లాడారు. రిజర్వాయర్ ను ఆనుకొని ఉన్న రాజీవ్ నగర్ కాలనీ రిజర్వాయర్లో తెప్పపై ప్రయాణించి కాలనీలోని సహాయక చర్యలను కలెక్టర్ పరిశీలించారు. వరద తగ్గేవరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉండాలని అన్నారు. అధికారులు,సిబ్బంది సూచనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వసతి గృహంలో ఏర్పాటు





చేసిన పునరావాస కేంద్రంలో సౌకర్యాలు మంచిగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వర్షాలు పడుతున్నట్లు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉందని, నిర్లక్ష్యంగా ఉండవద్దని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ వేణు,రెవెన్యూ అధికారులు,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర శేఖర్ రెడ్డి భౌతిక దేహానికి

# మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న నివాళి...

**తరంగాలు / నర్సంపేట ఆర్సీ:** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఉద్యమకారుడు ( నెక్కొండ కెసిఆర్) కొమ్మారెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి' సతీమణి మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న చంద్ర శేఖర్ రెడ్డి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట నెక్కొండ మండల భారత రాష్ట్రీయ సమితి పార్టీ నాయకులు నెక్కొండ పి ఏ సి ఎస్ చైర్మన్ మారం రాము ‘ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి ‘ లాయర్ కొమ్ము రమేష్ యాదవ్ ‘ భారత రాష్ట్రీయ సమితి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్ ‘



మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య' పొడిశెట్టి సత్యం' రావుల భాస్కర్ రెడ్డి ‘ కారింగుల సురేష్ ‘ దుగ్గి వెంకట్ రెడ్డి' రామారపు భద్రయ్య ‘ నెక్కొండ తెలంగాణ పార్టీ యూత్ అధ్యక్షుడు బొడ్డుపెల్లి



రాజు ‘ డోలి రవి ‘ మల్రెడ్డి కోటి రెడ్డి' కొయ్యేడి శ్రీనివాస్ ‘ బత్తుల శ్రీనివాస్ ‘ రామారపు లక్ష్మీనారాయణ ‘ రాపాక లచ్చులు ‘ వడ్డూరి సంపత్ ‘ ఈదునూరి శ్రీనాథ్ ‘ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకుంటున్న

**-పాలేరు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భుక్యా సురేష్ నాయక్**

**తరంగాలు/ పాలేరు ఆర్సీ:-** పాలేరు రూరల్ పెద్దతండ గ్రామ పంచాయతీ నక్కల బండ బజార్ నందు వరద ముంపు నకు గురైన పదిహేను కుటుంబాల వారు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ కు బాధితులు మేము వరదల వల్ల ప్రతి కుటుంబం వారు జ్వరాలు,దగ్గు,జలుబు తో బాధపడుతున్నము అని బోరుగా విలపించగా



వెంటనే స్పందించిన సురేష్ నాయక్ మెడికల్ ఆఫీసర్ బాలకృష్ణ తో మాట్లాడి స్థానిక ఏ ఎన్ ఎం ను పంపించి స్థానికులకు వైద్య సహాయం అందించి నేనున్నాను అని ధైర్యం చెప్పి ఏ అవసరం ఉన్న,ఏ ఆపద వచ్చినా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా మీకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. సురేష్ నాయక్ కు సహకరించిన వారిలో ఖమ్మం జిల్లా నాయకులు మొహమ్మద్. హాఫీజుద్దీన్, బెల్లంకొండ, కిరణ్, బ్యానోత్. హరి,మండల నాయకులు ఎన్ పీ చారి గ్రామ నాయకులు శేష్ రెడ్డి,రంజిత్ నాయక్,సంతోష్,సైధ తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డుల సమస్యలు పరిష్కరించాలి

**-వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం**





**తరంగాలు /ప్రతినిధి,కేసముద్రం:** హెూంగార్డుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి పిసిసి సభ్యులు దస్రు నాయక ఆధ్వర్యంలో హెూంగార్డులు వినతిపత్రం అందజేశారు. హైదరాబాదులోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని హెూంగార్డులు దస్రు నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.గత ఎన్నో సంవత్సరాల నుండి చాలీచాలని జీతంతో నెలసరి వేతనము కూడా సమయానికి రాక చాలా ఇబ్బందులకు హెూంగార్డులు ఇబ్బంది పడుతున్నారని ఈ సందర్భంగా దశ్రు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.తక్కువ జీతంతో అనేక ఇబ్బందులు పడుతున్న కూడా తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తున్నారని అన్నారు.హెూంగార్డుల సమస్యలు వేం నరేందర్ రెడ్డికి వివరించగా సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పుష్పల అశోక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గున్ను గంపయ్య ఉపాధ్యక్షులు యాకయ్య, సభ్యులు చేపూరి శంకర్, సభ్యులు బానోత్ మోహన్, హెూంగార్డుల ప్రతినిధులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 27 న ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుక

**-సికింద్రాబాద్ లోని హరి హర కళాభవనంలో**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** సెప్టెంబర్ 27న సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్లో తెలంగాణఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవం పురస్కరి ంచుకొని ఉద్యమకారులకు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమం ఉన్నందున ఉద్యమకారులందరూ సన్మాన కార్యక్రమానికి వందలాదిగా వచ్చి విజయవంతం చేయవలసిందిగా తెలంగాణఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్,పిలుపునిచ్చారు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అలాగే 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలంతో పాటు మిగతా రాయితీలు కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు ఎమ్మెల్సీ కోదండరాం తదితరులు హాజరవుతారని ఆయన అన్నారు.ఈ సమావేశంలో వలిగొండ మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్,శీలం స్వామి జోగు అంజయ్య గంధ మల్లమల్లమ్మ,మంటి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# అత్తింటి వేధింపులు తట్టుకోలేక వివాహిత ఆత్మహత్య



**తరంగాలు/వరంగల్ క్రైమ్:** అత్తింటి వేధింపులు తట్టుకోలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన వరంగల్ మండలంలోని పైడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎనుమాముల ఎస్సై రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం పైడిపల్లి గ్రామానికి చెందిన రావిరాకుల స్వాతి కి అదే గ్రామానికి చెందిన రావిరాకుల నిరంజన్ తో ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక పాప, బాబు ఉన్నారు.పెళ్లయిన తర్వాత నుంచి స్వాతి భర్త,అత్త కట్నం తీసుకురమ్మని స్వాతి ని వేధించేవారు. ఈ క్రమంలో పెద్దమనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయతీ జరిగింది.భర్త నిరంజన్ వినకుండా వేధించడం మానకపోయేసరికి తేదీ సెప్టెంబర్ 5వ తేదీన సాయంత్రం మృతురాలు గడ్డి మందు తాగి విషయాన్ని వారి అమ్మకు చెప్పగా వెంటనే చికిత్స నిమిత్తం ఎంజీఎం హాస్పిటల్ కి తరలించారు.చికిత్స పొందుతూ స్వాతి సోమవారం ఉదయం మృతి చెందింది.మృతురాలి తల్లి తలకోట్ల యశోద పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎనుమాముల ఇన్స్పెక్టర్ ఏ.రాఘవేందర్ తెలిపారు.

# భారీ వర్షంలో ప్రమాదాన్ని పసిగట్టిన రైల్వే ఉద్యోగులకు సన్మానం

**-విధినిర్వహణలో అంకితభావం... భారీ ప్రమాదాన్ని నిలువరించింది**
**-భారీ వర్షాల సమయంలో సకాలంలో దెబ్బ తిన్న ట్రాక్‌లను గుర్తించిన ఆరుగురు దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగులకు సత్కారం**
**-గడచిన 2 సంవత్సరాల పనితీరు & విజయాలపై బుక్‌లెట్‌ను విడుదల**





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈరోజు అనగా సెప్టెంబర్ 9 , 2024 న సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో, ఇటీవలి భారీ వర్షాల సమయంలో దెబ్బ తిన్న ట్రాక్‌లను సకాలంలో గుర్తించినందుకు తద్వారా పెద్ద ప్రమాదాన్ని నివారించినందుకుగాను ఆరుగురు ఉద్యోగులకు "సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్" అవార్డులను అందజేసారు మరియు "పర్ఫార్మన్స్ అచీవేమెంట్స్-(2022-23, 2023-24) - టూ గ్లోరియస్ ఇయర్స్ ఆఫ్ ఎక్సలెన్స్" పై బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్, నీరజ్ అగర్వాల్‌తోపాటు అన్ని శాఖల ప్రిన్సిపల్ హెడ్స్‌తో పాల్గొన్నారు. సికింద్రాబాద్ , హైదరాబాద్, విజయవాడ, గుంతకల్ , గుంటూరు మరియు నాందేడ్ మొత్తం ఆరు డివిజన్‌లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ఇటీవలి భారీ వర్షాల సమయంలో దెబ్బ తిన్న ట్రాక్‌లను సకాలంలో గుర్తించడం ద్వారా రైలు కార్యకలాపాలలో భద్రతకు అనుగుణంగా తమ విధులను నిర్వర్తిస్తూ సంపూర్ణ అంకితభావం మరియు అప్రమత్తతో విధులను నిర్వర్తించిన ట్రాక్‌మ్యాన్/ నెక్కొండ జి . మోహన్‌బీ ట్రాక్‌మ్యాన్/ మహబూబాబాద్ బి. జగదీష్ బీ ట్రాక్‌మ్యాన్/ మహబూబాబాద్ కె. కృష్ణ బీ బ్రిడ్జ్ మ్యాన్/ మహబూబాబాద్ బి. జైల్‌సింగ్ బీ జె. ఈ /పి. వే / మహబూబాబాద్ శ్రీ వి. సైదా నాయక్ మరియు ఎస్.ఎస్. ఈ/పి డబ్లు / మహబూబాబాద్ పి . రాజ మౌళి కు " సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్" ప్రదానం చేశారు . బుక్‌లెట్ విడుదల సందర్భంగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అత్యధిక స్థూల మూలాధార ఆదాయాన్ని రూ. 2022-23లో 18, 976.51 కోట్లు మరియు తదుపరి ఆర్థిక సంవత్సరం 2023-24లో రూ. రూ. 20, 339.36 కోట్లు. ఈ కాలంలో దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మొత్తం 1465 రూట్ కి.మీల దూరం వరకు "కవాచ్" అనే ప్రతిష్టాత్మక అత్యాధునిక స్వదేశీ అభివృద్ధి చెందిన ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థను మోహరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఓజనరల్ మేనేజర్ దక్షిణ మధ్య రైల్వే అనేక అవార్డులు మరియు ధృవపత్రాలను గ్రహీతగా ఉందని పేర్కొన్నారు. ఇది క్షణాలను ఆనందం మరియు గర్వంతో నింపడమే కాకుండా శ్రామికశక్తిలో నైతిక ప్రోత్సాహాన్ని కూడా సృష్టిస్తుంది. జోన్ గొప్ప దార్శనికతతో ముందుకు సాగుతున్న తీరు మరియు ప్రతి ఉద్యోగి సంస్థకు తమ శక్తియుక్తులను అందించడం ఖచ్చితంగా అభివృద్ధి పథంలో స్థిరమైన పురోగతిలో గొప్ప ప్రభావాన్ని సృష్టించగలదని ఆయన అన్నారు. దక్షిణ మధ్య రైల్వే సాధించిన విజయాలను సమగ్రంగా ప్రదర్శించేందుకు బహుముఖ బుక్‌లెట్‌ను తీసుకురావడానికి చేస్తున్న కృషిని జనరల్ మేనేజర్ అభినందించారు.జోన్ వ్యాప్తంగా రైళ్ల రాకపోకల భద్రతపై జనరల్ మేనేజర్ సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భద్రతకు సంబంధించిన వస్తువులు మరియు స్టేషన్ ఆస్తుల లభ్యత మరియు పనితీరుపై దృష్టి సారించి క్షేత్రస్థాయి తనిఖీలను ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అన్ని భద్రతా సంబంధిత రిజిస్టర్లు మరియు రికార్డులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని మరియు రైళ్లను సురక్షితంగా నడిపేందుకు సురక్షితమైన పని పద్ధతులను అనుసరించాలని ఆయన క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. అగ్నిమాపక నిరోధక యంత్రాలు మరియు పొగను గుర్తించే పరికరాలు తదితర భద్రతా వస్తువుల లభ్యతపై ఆయన చర్చించారు.అరుణ్ కుమార్ జైన్ రైల్వే బోర్డు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి, సరుకు రవాణా రైళ్ల సగటు వేగాన్ని మెరుగుపర్చడంపై దృష్టి సారించాలని డివిజనల్ రైల్వే మేనేజర్‌లందరిని ఆదేశించారు. యార్డుల్లో నిలచి ఉన్న రైళ్లలో ఎలాంటి అవాంఛనీయ కార్యకలాపాలు జరగకుండా యార్డుల్లో ఖాళీ రేక్‌లను బిగించే భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. పర్యవేక్షకులందరూ క్షేత్రస్థాయి కార్యాచరణను నిరంతరం పర్యవేక్షించాలని, ఏదైనా సమస్య ఉంటే తక్షణమే హాజరుకావా లని మరియు వీలైనంత త్వరగా సరిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. భద్రతా విషయానికి సంబంధించిన ఫిర్యాదును తక్షణమే హాజరు కావాలని మరియు ఫిర్యాదు పూర్తిగా పరిష్కరించబడిందో సంబంధిత అధికారి తనిఖీ చేయాలని కూడా ఆయన పేర్కొన్నారు.

# శీనన్న చొరవతో మున్నేరుల నిర్వాసితులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు

**-మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**





**తరంగాలు పాలేరు ఆర్సీ:-** మంత్రి పొంగులేటి శీనన్న చొరవతో మున్నేరు నిర్వాసితులందరికీ ఇళ్ల స్థలం లేదా డబుల్ బెడ్ రూం ఇళ్లు వస్తాయని, వరదల పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న బురద రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ప్రవేశపెట్టిందే కబ్జాదారుల ఆటకట్టించడానికి అని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట, జలగం నగర్ లోని వరద బాధితులకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి తో కలిసి నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలు అనుమతులు ఇవ్వడం ద్వారానే అనేక మంది పేదలు ఈనాడు వరద బాధితులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు ప్రత్యక్షంగా వచ్చి పేదల బాధలను చూసి చేతనైనా సాయం చేయాలని హితవు పలికారు. అంతే తప్ప వరదలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మాజీ సర్పంచ్ లు బండి జగదీశ్, మద్ది వీరా రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, సురేష్ నాయక్, మెండె వెంకటేశ్ యాదవ్, అంబటి సుబ్బారావు, తమ్మినేని నవీన్, బానోతు హరి, వెంకట నారాయణ, రానేరు మురళీ, కరాటే వేణు, బానోతు సాయి, గుగులోతు శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిస్ట్ మహెూపాధ్యాయ మావో కి విప్లవ జోహార్లు

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దంతాలపల్లి సబ్ డివిజనకార్యదర్శి చిర్రా యాకన్న**



**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట** కామ్రేడ్ మావో 48 వ వర్ధంతి సందర్భంగా నరసింహుల పేటమండల పడమటి గూడెం లోమావో చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అరిపించి,రెండు నిముషాలు మౌనం పాటించారు ఈ సందర్భంగా , యాకన్న మాట్లాడుతూ చైనా లో నూతన ప్రజాస్వామిక పంథాలో విప్లవాన్ని సాధించిన మార్బిస్ట్ మహెూపాధ్యాయ లు కామ్రేడ్ మావో జెడాంగ్ బాటలో భారతదేశంలో సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన చైనాలో నూతన తరహాలో విప్లవాన్ని సాధించేందుకు కృషి చేసిన మావో ఆలోచనా విధానం శ్లాఘనీయమన్నారు. మార్బ్స్, ఎంగెల్స్, లెనిన్ ల సిద్ధాంతం వెలుగులో చైనాలో విప్లవానికి మావో సారథ్యం వహించారని ఆయన తెలియజేశారు. మార్బ్స్ రూపొందించిన సిద్ధాంతంలో పెట్టుబడిదారీ దేశాలలో ముందుగా విప్లవాలు వస్తాయని చెప్పారనీ, ఆ వెలుగులోని రష్యాలో లెనిన్ విప్లవం సాధించారని అన్నారు.తనదైన శైలిలో వెనుకబడిన వ్యవసాయక దేశం, రాచరిక వ్యవస్థ కలిగిన దేశంలో విప్లవాన్ని మావో నడిపించారని పేర్కొన్నారు. లాంగ్ మార్చ్ ద్వారా 20 సంవత్సరాలలో 1949 లోనే చైనా లో విప్లవాన్ని సాధించారని వివరించారు. భారతదేశంలో కూడా ఈ తరహా నూతన ప్రజాస్వామిక విప్లవం సాధించేందుకు విప్లవ పార్టీలు పోరాడుతున్నాయని తెలియజేశారు.మోడీ ప్రభుత్వం వివిధ సంస్కరణల పేరుతో ప్రజల పైన, కార్మిక వర్గం పైన, రైతుల పైన చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఫాసిష్టు ధోరణులు పెరుగుతున్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వ పాలనపై ప్రజలు పోరాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జక్కి యాకన్న వెంకన్న సాయిలు యాకన్న సునీత యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

**-నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...**
**భాజాపా నాయకులు,ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు..**



**తరంగాలు/తల్లాడ ప్రతినిధి:**
భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు ఆధ్వర్యంలో అన్నారుగూడెం గ్రామంలో రైతుల వ్యవసాయ క్షేత్రాలను భాజాపా నాయకులు ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు మండల నాయకులతో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత 20 రోజుల నుంచి కురుస్తున్నటువంటి అకాల వర్షాల వల్ల పంట పొలాలు పూర్తిగా దెబ్బ తిన్నాయని అన్నారు. అసలే రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఉందన్నారు. రైతులు రాను రాను వ్యవసాయానికి దూరమవుతున్నారని అన్నారు. రైతుల పరిస్థితి ఈ విధంగా ఉంటే ప్రకృతి కూడా కన్నెర్ర చేసి రైతులను నష్టపరచిందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వరి,పత్తి,మిర్చి,మొక్కజొన్న పొలాలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, పత్తి కాపు కొచ్చేదశలో ఉండి వర్షాల వల్ల పూత అంతా రాలిపోయి మొదు భారీ పోయిందని అన్నారు. ఎకరానికి క్వింటా రెండు క్వింటాలు కూడా వచ్చే స్థితిలో లేదన్నారు. రైతులు ఎకరాకు పూర్తిస్థాయిలో 30 వేల నుంచి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టినారన్నారు. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితిలో లేకుండా జిల్లా రైతాంగం అతలాకుతలమవుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులని పంపి పంట నష్టాన్ని లెక్కించాలని అన్నారు. ఇక్కడ పంట పొలాలో నుండే సత్తుపల్లి వ్యవసాయ అధికారితో చరవాణిలో రైతుల పరిస్థితిని వివరించారు.

నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకూ భాజపా రైతుల తరపు నుండి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు,మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, ఉపాధ్యక్షులు సంగీతం సాయిచందు, కార్యదర్శి రాయల రమేష్, యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్, నాయకులు వేముల వెంకటరామయ్య, రైతులు బీరెల్లి సామేలు, మల్లెడి రామారావు, కిలారు వెంకటేశ్వర్లు, గొడ్లకిసింది యాకోబు, వెంకటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కేంచే మొగలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
ఈరోజు కేసముద్రం మండల అర్పనపల్లి గ్రామానికి చెందిన కేంచే మొగలి, భార్య రాజమణి,శనివారం ప్రమాదవశాత్తు మరణించగా విషయం తెల్సుకున్న కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి, మనోధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు దయాకర్,కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి ,ఎండి నవాజ్, తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్య శిబిరం.





**తరంగాలు న్యూస్ - నర్సింహుల పేట**
నర్సింహులపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆదిర్వంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలో జ్వరం ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలని మన చుట్టూ పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి వ్యాధులు సోకకుండా జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ బి. చైతన్య ఏ ఎన్ ఎం లు ప్రసన్న కుమారి,కృష్ణవేణి , ఎంల్ హెచ్ పి అన్వేష్ ఆశ వర్కర్లు వెంకటలక్ష్మి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండించిన యూట్యూబ్ జర్నలిస్టులు

**-విధివిధానాలు రూపొందించండంటూ సూచన**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
ఆ ట్యూబ్ ఈ ట్యూబ్ అంటూ యూట్యూబ్ జర్నలిస్టులను అవమాన పరుస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను యూట్యూబ్ జర్నలిస్టులు ఖండించారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక పరిధిలో సూరారం లో యూ ట్యూబ్ జర్నలిస్టులు సమావేశం ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని శాటిలైట్ చానల్ లు సైతం సోషల్ మీడియా కేంద్రంగా పని చేస్తున్నాయని, ఇలాంటి తరుణంలో యూట్యూబ్ జర్నలిస్టులను అవమాన పరుస్తూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం బాధాకరమని అన్నారు. ప్రముఖ ఛానెల్స్ లో పనిచేసిన జర్నలిస్టులే చాలా వరకు ఆయా యాజమాన్యాలతో ఇముడలేక స్వంతంగా యూట్యూబ్ ఛానెల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు క్షణాల్లో సమాచారం అందించడంలో యూట్యూబ్ ఛానల్ లు ముందున్నాయని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. యూ ట్యూబ్ చానెల్ నిర్వాహకులు, జర్నలిస్టులు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా పనిచేసుకుంటూ వెళు _న్నారని, ఒకవేళ ముఖ్యమంత్రి విధివిధానాలు రూపొందిస్తే యూట్యూబ్ జర్నలిస్టులకు మరింత మేలు చేసిన వారౌతారని వారు అన్నారు. గత ప్రభుత్వం కూలడానికి, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడటానికి సోషల్ మీడియా పాత్ర ఎంతకీలకమో ప్రతి ఒక్కరికి తెలుసని వారున్నారు. శాటిలైట్ ఛానల్స్ మించి యూట్యూబ్ ఛానల్ లు అత్యధిక ప్రేక్షకుల ఆదరణ పొందుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వాస్తవాలు తెలుసుకుని యూ ట్యూబ్ జర్నలిస్టులకు సముచిత గౌరవం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూట్యూబ్ జర్నలిస్టులు గోగులపాటి కృష్ణమోహన్ (నా టీవి), దండుపాటి కోటేశ్వరరావు (ప్రజా గళం), పల్నాటి శివ (ఐవి34), శ్రీధర్ (న్యూస్ ఆన్ టీవి), విష్ణు చైతన్య (విసి మీడియా) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణ రావు జయంతి

**-నివాళులు అర్పించిన ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్**



**తరంగాలు/పర్వతగిరి:**
సోమవారం రోజు ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యం పి ఓ పాక శ్రీనివాస్,కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్,ఏ పి ఓ సుశీల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ స్వప్న, కంప్యూటర్ ఆపరేటర్లు షబానా,రాజేష్,సరిత మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**తరంగాలు న్యూస్ నర్సింహులపేట**
నర్సింహులపేట మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ప్రజాకవి పుట్టుక నిధి చావు నీది - బ్రతుకంతా దేశానిది అని నినదించిన కాళోజి నారాయణరావు,జయంతి వేడుకలను తహసిల్దార్ నాగరాజు కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని, రాజకీయ,సామాజిక చైతన్యల సమహారం నిజం అరాచక పాలనకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలమైతిన ప్రజాకవి కాళోజి అన్నారు. కాళోజి జన్మదినాన్ని తెలుగు భాష దినోత్సవం గా జరుపుకోవాలని నిజంగా ఆయనకు మనం ఇచ్చే గౌరవం అన్నారు . ఈ కార్యక్రమంలో. డిప్యూటీ తాసిల్దార్ సంజీవయ్య రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి వరద సాయం...

**-క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి**





**తరంగాలు/ పాలేరు ఆర్సి:-**
పాలేరు నియోజకవర్గంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం అందిస్తామని, బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఇస్తున్న నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు పడటంతో పాలేరు రూరల్ మండలంలోని పలు గ్రామాలు మున్నేరు ముంపునకు గురయ్యాయన్నారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రెండు మూడు రోజుల్లో ఆసరా అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు అందుతుందని హామీ ఇచ్చారు. అనంతరం తీర్థాల కూడలి సమీపంలోని మున్నేరు వరద ఉధృతి తీరు పరిశీలించారు. క్రమక్రమంగా ఉధృతి తగ్గుతుందని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఇన్ స్పెక్టర్ ముస్కా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, బోడా వెంకన్న, కృష్ణయ్య, మంజ్యా, సేవియా, భద్రయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు కాళోజీ

**-తెలంగాణ భాష దినోత్సవ శు భాకాంక్షలు తెలిపిన....**
**-మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి...**



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :**
చిరస్మరణీయుడు కాళోజీ నారాయణ రావు అని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ భాషా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం,తన వ్యాసాలు, రచనల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయునికి భారత రాష్ట్రీయ సమితి పార్టీ పక్షాన నివాళ్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "నా ఖమ్మం కోసం నేను"కార్యక్రమంలో వరదల్లో కొట్టుకుపోయిన సర్టిఫికెట్లు జారీ

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ముంపు ప్రాంతాల్లో భారీ వర్షాలు,వరదల వల్ల సర్టిఫికెట్లు, విలువైన డాక్యుమెంట్లు పోగొట్టుకున్న వారికి నా ఖమ్మం కోసం నేను కార్యక్రమంలో భాగంగా సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సర్టిఫికెట్ల జారీకి చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో సామాగ్రితో పాటు, సర్టిఫికెట్లు, పత్రాలు పోగొట్టుకున్న ముంపు ప్రాంతాల వారికి సర్టిఫికెట్ల, పత్రాల జారీకి పకడ్బందీ కార్యాచరణ చేపట్టనున్నట్లు అన్నారు.ఇట్టి ప్రక్రియ నిమిత్తం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ముంపు ప్రభావిత 14 డివిజన్లలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి, సర్టిఫికెట్లు,విలువైన పత్రాలు కోల్పోయిన వారికి మంగళవారం మధ్యాహ్నం నుండి దరఖాస్తుల స్వీకరణ చేయనున్నట్లు అన్నారు.ఇట్టి శిబిరాలు,డివిజన్ నెం. 46, 47, 48 లకు సంబంధించి నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలో, 11వ డివిజన్ కు సంబంధించి ఐటి హబ్ లో, 16వ డివిజన్ కు సంబంధించి దంసలాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, 17వ డివిజన్ కు సంబంధించి గీతాంజలి పాఠశాలలో, 49వ డివిజన్ కి సంబంధించి డిఆర్డీవో కార్యాలయంలో, 28, 29, 30 డివిజన్లకు సంబంధించి రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, 59, 60 డివిజన్లకు సంబంధించి రామన్నపేట రైతు వేదికలో, 34, 35 డివిజన్లకు సంబంధించి ప్రభుత్వ మహిళా కళాశాల, గాంధీ చౌక్ లలో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి శిబిరాల్లో ముంపు ప్రాంతాల్లో సర్టిఫికెట్లు, విలువైన పత్రాలు కోల్పోయిన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఇంటి యజమాని నుండి దరఖాస్తుల స్వీకరణ భాగంగా, తమకు, తన పిల్లలకు సంబంధించిన సర్టిఫికెట్ల వివరాలు దరఖాస్తులో పొందుపర్చాలని తెలిపారు. దరఖాస్తులో పొందుపరిచిన సర్టిఫికెట్ల వివరాల ఆధారంగా సంబంధిత శాఖల అధికారులతో సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు.వారం రోజులపాటు దరఖాస్తుల స్వీకరణ చేసి,రెండో వారంలో సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టబడునని,ఒక దరఖాస్తుదారునికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లను పొందిన మీదట, లామినేషన్ చేపట్టి,ఒక ఫోల్డర్ లో దరఖాస్తుదారునికి అందజేయనున్నట్లు అన్నారు. సర్టిఫికెట్ల జారీకి మీ సేవ, ధరణి,ఇతరత్రా రుసుము,లామినేషన్ ఖర్చు అంతయు ప్రభుత్వమే చెల్లిస్తుందని, దరఖాస్తుదారునికి ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తామని కలెక్టర్ అన్నారు.విదేశాల్లో అడ్మిషన్లు, ఉపాధి తదితర అత్యవసర అవసరాల ఉన్నవారు తమ హాట్ లైన్ నెంబర్ తెలియజేస్తూ,టోల్ ఫ్రీ నెం. 1077 కి సంప్రదించాలని, 9063211298 నెంబర్ కి వాట్సాప్ ద్వారా అత్యవసరానికి సంబంధించి రుజువులు సమర్పించాలన్నారు.ఇట్టి వారికి ప్రోవిజనల్ సర్టిఫికెట్లు వారంలో అందజేసేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు.అత్యవసరమైన వారు, అత్యవసరానికి ఆధారాలు తప్పక సమర్పించాల్సి ఉంటుందన్నారు.పై సర్టిఫికెట్ల జారీ కేవలం ఇటీవలి



భారీ వర్షాలు, వరదల వల్ల సర్టిఫికెట్లు, విలువైన డాక్యుమెంట్లు కోల్పోయిన ముంపు ప్రాంతాల వారికి మాత్రమే నని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఈడీఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ కాళోజీ నారాయణ రావుకి నివాళులర్పించిన ఎంపిడిఓ ఆఫీసు సిబ్బంది



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :** ప్రజా కవి,పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం రోజు ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా తెలంగాణ భాష, సాహిత్యానికి కాళోజీ చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ గుంటి పిచ్చయ్యకు కాళోజీ కల అవార్డు






**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి** జాతీయ కళావేదిక రవీంద్ర భారతి నందు మాతృమూర్తి స్పెషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో మఠంపల్లి మండల కేంద్రం కి చెందిన కళా ప్రపూర్ణ నట శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య కు కాళోజీ కల అవార్డు 2024 అవార్డును ప్రధానం చేశారు నిర్వాహకులు ఎస్ రామ్మోహన్రావు కే కృష్ణమూర్తి విశ్వనాథ్ తదితరులు పాల్గొని మాతృమూర్తి సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్లో పాల్గొన్న డాక్టర్ గుంటి పిచ్చయ్యను అభిమానించి ఆత్మీయ సన్మానం చేశారు కవులు కళాకారులు అభిమానులుగుంటి పిచ్చయ్య కళా సేవలను అభిమానించారు డాక్టర్ గుంటి పిచ్చయ్య మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ సాహిత్యం పట్ల చేసిన సేవలను కొనియాడారు కాళోజీ కళ అవార్డు 2024 రావడం పట్ల తెలంగాణ నాటక రాష్ట్ర సమాచార సమైక్య అధ్యక్షులు సదానందం ఉపాధ్యక్షులు పులి కృష్ణమూర్తి ధర్మమూరి వెంకటేశ్వర్లు కంబాల శీను దంతగాని సత్యనారాయణ అభిమానించారు

# కామ్రేడ్ మావో పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:** తాడిత,పీడిత ప్రజలంతా కామ్రేడ్ మావో పోరాట స్ఫూర్తితో ఉద్యమించి, దేశంలో నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని సాధించుకోవాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు.సోమవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు,చైనా విప్లవ రథసారధి కామ్రేడ్ మావో 48వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం. ఎల్ )మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు మాట్లాడుతూ దేశంలోని ఏడు దశాబ్దాల పార్లమెంటరీ పాలనలో ప్రభుత్వాలు ప్రజలకు కనీసం ఉచితంగా నాణ్యమైన విద్య ,వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా , ఆదాని, అంబానీ, టాటా, బిర్లా ,లాంటి పెట్టుబడి దారుల ఆర్థిక దోపిడికి వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ప్రభుత్వా లు అసెంబ్లీలో, పార్లమెంట్లలో చేసే చట్టాలు ,సంస్కరణలుదేశ ప్రజలను పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావుల నుండి బయట పడేయలేక పోతున్నాయని, ప్రజల కనీస మౌలిక సమస్యలు తీర్చలేక పోయాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడాలని, చైనాలో మావో నిర్వహించిన తరహాలో దేశంలో పోరాటాలను నిర్వహించి అసమానతలు లేని సమ సమాజాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్, ప్రజా సంఘాల డివిజన్ నాయకులు ధార లింగన్న, జవహర్ లాల్ ,మనోహర చారి, రైతులు సంఘం డివిజన్ నాయకులు శ్రీరామోజీ భద్రన్న ,ఐఎఫ్టియు జిల్లా నాయకులు మోతే వీరారెడ్డి, రాజేందర్, ఆలీ, విలాస్ రెడ్డి, సుధాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజులపాటు మండలంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్య సేవలు బంద్

## -మండల ప్రజలు సహకరించాలి
## -ఆర్ఎంపి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పర్వతగిరి

**తరంగాలు/పర్వతగిరి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి పి.ఎం.పి లపై ఐఎంఏ మరియు డిఎంహెచ్ఓ దాడులను నిరసిస్తూ తెలంగాణ ఆర్ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ఆదేశాల మేరకు పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎంపి,పిఎంపీలు తమ వైద్య సేవలను నేటి నుండి నాలుగు రోజులపాటు



నిలిపి వేసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు,అందుకు మండల ప్రజలు సహకరించాలని పర్వతగిరి మండల ఆర్ఎంపి పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు జి. ఏకాంబరం తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ వచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా గ్రామీణ ప్రజలకు ధైర్యాన్నిచ్చి ప్రాథమిక వైద్యాన్ని అందించామని, కొంతమంది ఆర్ఎంపీలు తమ ప్రాణాలను కూడా కోల్పోయారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల వెల్ఫేర్ ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ్ మెడికల్ స్టోర్ యజమాని మృతి


## -నెక్కొండ మండల ఫార్మసీ సంఘం సభ్యుల నివాళి



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఉదయ్ మెడికల్ స్టోర్ యజమాని కొమ్మారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. నెక్కొండ మండల ఫార్మసీ సంఘం సభ్యులతో కలిసి అధ్యక్షుడు దొడ్డ వెంకన్న చంద్రశేఖర్ రెడ్డి భౌతిక దేహానికి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చల్ల లక్ష్మారెడ్డి, అనంతుల మురళి, సొంటి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, పెరుమాండ్ల ప్రశాంత్,దొంగల అశోక్,అన్నారపు సాయి,జన్ను కనకరాజు, మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి నివాళులర్పించిన...

## -పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి



**తరంగాలు/ నర్సంపేటఆర్సీ** నెక్కొండ పట్టణానికి చెందిన కొమ్మారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మృతిచెందగా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి కుసుమ చెన్నకేశవులు ఈదినూరి సాయి కృష్ణ చల్ల శ్రీపాల్ రెడ్డి పాపిరెడ్డి మెరుగు విజయ్ కొల్లి రామచంద్రారెడ్డి ఎండి అన్వర్ పాషా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# కాళోజీ జీవితం భావితరాలకు ఆదర్శం....

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా..**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
కాళోజీ జీవితం,కవిత్వం భావితరాలకు ఆదర్శం అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. సోమవారం కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో కాళోజీ చిత్రపటానికి... హన్మకొండ లోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**
కాళోజీ నారాయణ రావు 110 జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.కాళోజీ నారాయణ రావు "పుట్టుక నీది,చావు నీది...బతుకు అంతా సమాజానిది" అని వారు మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు.ఒక్క వ్యక్తి మంచి చెడులను గుర్తించేది వారి వారి పనులే అని వారు చెప్పిన మాటలు మన విధి నిర్వహణకు చాలా దగ్గరగా ఉంటాయని, కాళోజీ అంతటి గొప్ప వ్యక్తి గా గుర్తింపు పొందుటకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా అన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు పీవీ నసింహారావు లాంటి గొప్ప వ్యక్తికి దిశ నిర్దేశం చేసి వారి రాజకీయ ప్రస్థానంలో వెన్నంటి ఉన్న గొప్ప వ్యక్తి కాళోజీ అని గుర్తు చేశారు.తెలుగు భాషకు చేసిన సేవలు మరువలేనివని, తెలుగు భాష సంస్కృతి ని పెంపొందించుటకు చేసిన కృషి ఫలితంగా వారి జయంతిని తెలుగు భాష దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ , జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఉమా రాణి కాళోజీ నారాయణ రావు రాసిన పుస్తకాలు, వారి జీవన విధానం గురుంచి ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ కార్యక్రమం లో వివిధ శాఖల జిల్లా అధికారులు కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు.



## రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా...

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
హైదరాబాద్ మహాత్మా బాపు రావు పూలే ప్రజా భవన్ లో మంగళవారం (ఈ నెల 10వ తేదీ నేడు ) జరిగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సోమవారం ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం సమావేశాలు జరుగుతున్నందున మంగళవారం(నేడు ) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్టు,ఈ మార్పును వరంగల్ జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ప్రజావాణి అర్జీలు సత్వరమే పరిష్కరించాలి...

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
ప్రజావాణిలో స్వీకరించిన అర్జీల ను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి , ఆర్డీవో కృష్ణ వేణి,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యల పైన ఫిర్యాదులను స్వీకరించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 80 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ సంబంధిత సమస్యలు, కుటుంబ సమస్యలు తదితర సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని, వాటిని వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించి ప్రజలకు ప్రభుత్వం పై నమ్మకం కలిగించేలా ఉండాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు.వచ్చిన దరఖాస్తులో ఎక్కువగా రెవెన్యూ శాఖ 34, ఇడిఎస్సి కార్పొరేషన్ 17 , మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం వరద బాధితులకు సహాయం అందించిన తడిసిన



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామానికి చెందిన తడిసిన మల్లారెడ్డి బిజెపి ఆత్మకూరు(ఎం)మండల మాజీ అధ్యక్షుడు సోమవారం రోజున ఖమ్మంలో వరద బాధితులకు అండగా నిలుస్తున్న వారిలో తనుకూడా తన వంతు సహాయాన్ని అందించటం జరిగింది.వీరితోపాటు మండల బిజెపి నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ప్రధాన పార్టీలకి బీసీల రిజర్వేషన్ భవిష్యత్తు ఎజెండగా మారబోతుందా ?

**-కుల గణన దేశంలో అనివార్యమా**
**-ఏకమవుతున్న బీసీ కులాలు**
**-బీసీల వాటా తేల్చకుంటే గ్రామస్థాయి నుండి ఉద్యమం**
**-భవిష్యత్తు ఎన్నికల్లో ప్రధాన పార్టీలకి ప్రధమ ఎజెండాగా మారబోతున్న బీసీ రిజర్వేషన్**
**-తాడిశెట్టి క్రాంతి కుమార్**
**తెలంగాణ ఉద్యమకారుడు,రాజకీయ విశ్లేషకుడు**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
భారతదేశంలో స్వతంత్రం పూర్వం , స్వతంత్రం వచ్చిన తర్వాత బీసీల స్థితిగతుల పైన ఎన్నో అధ్యయనాలు చేసినప్పటికీ ఈ దేశంలో మెజార్టీ ప్రజలైనటువంటి బీసీలకు అన్యాయమే జరిగింది, ఒకవైపు ఎస్సీ,ఎస్టీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు ఉండడం వల్ల రాజ్యాంగం వారికి ఇచ్చినటువంటి హక్కుల మేరకు వారికి ఈ దేశంలో కొంత న్యాయం జరిగింది.కానీ భారత దేశ స్వతంత్ర పోరాట ఉద్యమంలో అనేక పోరాటాల్లో ముఖ్యంగా తెలంగాణ సాయుధ పోరాటంలో,తెలంగాణ ఉద్యమాలలో ఎక్కువ శాతం ప్రాణాలు కోల్పోయింది బీసీలే అయినప్పటికీ బీసీ ప్రజలకు మాత్రం ఏ రాజకీయ పార్టీ సరైన గుర్తింపు ఇవ్వలేదు వారికి రావాల్సిన వాటా,హక్కులను కల్పించలేదు.ఈ దేశంలో ప్రతి పార్టీలో పార్టీ జెండాలు మోస్తున్న అత్యధిక శాతం మంది బీసీలైనప్పటికీ వారికి ఆ పార్టీల్లో సరైన న్యాయం జరగలేదనేది జగమెరిగిన సత్యం,మెజార్టీ హిందువులైనటువంటి బీసీలు తమకు రావాల్సినటువంటి హక్కులను సాధించుకోవడంలో విఫలమయ్యారు,ఎందుకంటే వారిని కులాలుగా విభజించి ఆ కులాలను ఐక్యమత్యం కాకుండా చేయడంలో ఆధిపత్య కులాలు సఫలమయ్యారు,నిరంతరం బీసీలు చైతన్యం కాకుండా ఉండేందుకు బీసీలను ప్రలోభాలకు గురిచేస్తూ వారి నుండి ఎదిగి వచ్చిన నాయకత్వాన్ని ఏదో ఒక ఆశ చూపి ఆ ఉద్యమాన్ని నీరుగార్చే విధంగా ప్రయత్నాలు చేస్తూ బీసీ ఉద్యమానికి ఆదిలోనే అంతం చేస్తున్నారు.ప్రతి సందర్భంలో బీసీల చైతన్యం కోసం బీసీల హక్కుల కోసం బీసీలకు రావాల్సిన వాటా కోసం ముఖ్యంగా బీసీల రిజర్వేషన్ల కోసం ఎన్నో సభలు సమావేశాలు కొన్ని ఏండ్ల తరబడి జరుగుతున్నప్పటికీ ఈ దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణమైన హక్కులను కల్పిస్తూ బీసీలకు న్యాయం చేయలేకపోయాయి,కేవలం తమిళనాడు రాష్ట్రంలో మాత్రమే అధికారికంగా చట్టబద్ధత పొంది బీసీలు అత్యధిక రిజర్వేషన్లను పొందుతున్నారు.ఆ తర్వాత ఈ బీసీలకు రావలసినటువంటి వాటాల పైన ఒత్తిడి తీసుకొచ్చిన ప్రతి సందర్భంలో రిజర్వేషన్ల పెంపుపై జరుగుతున్న తర్జనభజనకు అడ్డుగా నిలిచింది సుప్రీంకోర్టు తీర్పునిచ్చినటువంటి ఇంద్రసహాన్ని కేసు,ఈ కేసు ద్వారా ఏ రాష్ట్రలలోనైనా,కేంద్రంలో అయినా 50శాతం మించి రిజర్వేషన్లను అమలు చేయవద్దు అంటూ తీర్పుని ఇవ్వడం జరిగింది. కానీ,50శాతం మించి ఇవ్వాలి అని ఏ రాష్ట్రమైనా లేదా కేంద్రమైన ప్రతిపాదిస్తే దానికి స్పష్టమైనటువంటి ఆధారాలు ఉండాలని దానికోసం కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచుకునే అధికారం ఉందని షెడ్యూల్ తొమ్మిదిని సవరించుకుంటూ చట్టబద్ధతతో బీసీలకు వాటా పెంచుకోవచ్చు అని కూడా వివరించడం జరిగింది.కానీ ఏ రాజకీయ పార్టీ కూడా తమ ఎన్నికల ఏజెండాలో బీసీలకు పూర్తిస్థాయి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇవ్వలేదు. కానీ,ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ తాము అధికారంలోకి వస్తే కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేసి ఆ డిక్లరేషన్ ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అందులోని రెండు ప్రధాన అంశాలు కుల గణనను చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థలో అవకాశం ఇస్తామని చెప్పడం జరిగింది,మరో అంశం బడ్జెట్లో ప్రతి ఏటా 20వేల కోట్ల రూపాయలను బీసీ సంక్షేమ కోసం ఖర్చు చేస్తామని 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలను బీసీల కోసం ఖర్చు చేస్తామని చెప్పి మొదటి బడ్జెట్లో 9000 కోట్ల రూపాయలను కేటాయిస్తూ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది.దానితో కాంగ్రెస్ పై ఉన్న నమ్మకం బీసీల్లో తగ్గిపోయింది.అలా మరొకసారి బీసీ ఉద్యమానికి ఆర్జం పోసినట్టు అయింది మౌనంగా ఉన్నటువంటి బీసీ మేధావులు,రాజకీయ నాయకులు,ప్రజా సంఘాలు,బీసీ ప్రజలు సంకటితంగా ఒకే వేదిక మీదికి రావడానికి ప్రయత్నాలు చేస్తూన్నాయి, ఈసారి కాకుంటే మరెప్పుడు కూడా బీసీలకు రిజర్వేషన్లు సాధించలేమనే స్థాయికి ఉద్యమాన్ని తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు,అందులో తెలంగాణ రాష్ట్రం లోని బీసీ ప్రజలు ముందున్నారు.బీసీల ఉద్యమాన్ని,బీసీల్లో వచ్చినటువంటి చైతన్యాన్ని చూసినటువంటి పార్టీలు తమ భవిష్యత్తు కార్యాచరణ బీసీ రిజర్వేషన్లు అనే అంశం పైన దృష్టి సాదించాయి ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షాలకు ఇది ఒక అస్త్రంగా మారింది దేశంలో,రాష్ట్రంలో ప్రతిపక్షాలన్నీ కూడా కులగణన చేపట్టి బీసీలకు రావలసినటువంటి వాటాన్ని వారికి ఇవ్వాలనే డిమాండ్ ను ముందుకు తీసుకు రావడం జరిగింది.మేమెంతో మాకు అంత వాటా అనే నినాదాన్ని బలంగా దేశవ్యాప్తంగా వినిపిస్తున్నాయి.ఆర్ఎస్ఎస్, దానికి తోడు జనాభా లెక్కల సేకరణ జరిగే సమయంలో కేంద్ర ప్రభుత్వం కులాలను కూడా లెక్కించాలని చెప్పింది, ఆర్ఎస్ఎస్ ఎజెండా,బిజెపి ఎజెండా ఒకటే కాబట్టి బీసీల్లో ఒక నూతన ఉత్తేజం రావడం జరిగింది, మరొకవైపు ప్రధాన ప్రతిపక్ష మైనటువంటి కాంగ్రెస్ పార్లమెంట్లో దూకుడు విధానంతో బిజెపి బీసీ రిజర్వేషన్లు మరియు కులగణన పైన ఒక స్పష్టమైన వైఖరి కోసం ప్రయత్నం చేస్తుంది.అంతలో కాంగ్రెస్ నాయకుడు అయినటువంటి రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని చేత పట్టుకొని కూలగణన చేపట్టి జనాభా దామాశ ప్రకారం, ఎవరికి రావాల్సిన వాటా వారికి ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది, దీనితో భవిష్యత్తులో రాబోయే 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు, కులగణన ప్రధాన ఎజెండాగా మారబోతున్నాయి,ప్రధాన పార్టీలకు బీసీ వాదాన్ని ఎత్తుకోవాల్సి వస్తున్నది,ఎత్తుకోని పార్టీలను బీసీలు బొంద పెట్టబోతున్నారు అని ఈ దేశంలో అన్ని పార్టీలు గమనించాయి,కమ్యూనిస్టు పార్టీలు బీసీల రిజర్వేషన్ల కోసం ముందుకు రావడానికి బీసీ ప్రజానీకం హర్షించాయి.ఇన్ని ఏళ్లుగా మోసపోతున్నటువంటి మెజార్టీ ప్రజలైనటువంటి బీసీలకు ఇప్పుడు న్యాయం జరగకపోతే భారత దేశంలో మరో ఉద్యమంగా మారి వారి కోసం ఒక పార్టీని సైతం స్థాపించే స్థాయికి చైతన్యం చేయబడే ఆలోచనలో మేధావులు రాజకీయ నాయకులు అడుగులు వేస్తున్నారు ఇదే జరిగితే బీసీలకు రాజ్యాధికారం సాధన సులువు అవుతుంది. ఇతర దేశాలలో మెజార్టీ ప్రజలు మైనార్టీ ప్రజలను శాసిస్తూ అధికారాన్ని కొనసాగిస్తాయి. కానీ ఈ దేశంలో మెజారిటీ ప్రజలు బానిసలుగా మారి మైనారిటీ జనాభా ఉన్నటువంటి కులాలు మెజార్టీ ప్రజల పైన ఆధిపత్యాన్ని చూపిస్తూ రాజ్యాన్ని వారి చేతిలో ఉంచుకుంది దానికి ముఖ్యమైన కారణం కులాలు,ఆధిపత్య కులాలు,కులాలలను సృష్టించి మన మధ్య ఐక్యమత్యం రాకుండా చేసి అధికారాన్ని వారి చేతిలో పెట్టుకొని మనల్ని శాసిస్తున్నారు. దీన్ని ఇన్నేళు ్లగా ప్రజల్లోకి తీసుకోవడంలో వైఫల్యం చెందిన బీసీ నాయకులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కార్యాచరణ రూపొందించి ప్రజల్లోకి బలంగా వెళ్తున్నారు ఒకవేళ ప్రజల్లో ఈ బీసీ వాదం బలపడితే మెజార్టీ ప్రజలైనటువంటి బీసీలే ఈ దేశంలో రాజ్యాధికారం సాధిస్తారు.

ఆర్టికల్ రాసినది:తాడిశెట్టి క్రాంతి కుమార్ తెలంగాణ ఉద్యమకారుడు,రాజకీయ విశ్లేషకుడు,
హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్,
తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం కన్వీనర్,
వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెడ్ కాండేట్.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**